RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 02 సంచిక - 06 పేజీలు - 05 వెల - 04/- శనివారం 28 సెప్టెంబర్ 2024

# దసరా తరవాత కుంకీ ఏనుగులు

## మావటీలతో సహా పంపేందుకు కర్నాటక అంగీకారం

## డిప్యూటి సిఎం పవన్‌తో కర్నాటక మంత్రి ఒప్పందం




విజయవాడ,:సెప్టెంబర్ 27, ఆంధ్ర ప్రగతి : కుంకీ ఏనుగుల అంశంపై ఏపీ-కర్ణాటక ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరింది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే సమక్షంలో ఇరు రాష్ట్రాల అటవీశాఖ అధికారులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కర్ణాటక నుంచి 8 ఏనుగులను ఏపీకి పంపే అంశంపై ఒప్పందం జరిగింది. చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లోని జనావాసాల్లోకి ఏనుగుల సంచారం కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ విషయంపై ఇటీవల పవన్‌కల్యాణ్ బెంగళూరు వెళ్లి కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే, అక్కడి అధికారులతో చర్చించారు. కుంకీ ఏనుగులను పంపాలని ప్రతిపాదించగా వారు సానుకూలంగా స్పందించారు. దీనికి సంబంధించిన ఒప్పందం శుక్రవారం జరిగింది. చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాలోని జనావాసాల్లోకి ఏనుగుల సంచారం కారణంగా తలెత్తిన ఇబ్బందులను పరిష్కరించేలా కుంకీ ఏనుగులు తేవాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.

మిగతా 2లో

# జగన్ ను తిరుమల రావొద్దని ఎవరన్నారు ?

- డిక్లరేషన్ ఇవ్వాలన్న కారణంతోనే జగన్ తిరుమలకు రాలేదు.!
- శ్రీవారి పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది.
- కల్తీ అయ్యిందన్న రిపోర్టును బయటపెట్టకపోతే మేము తప్పు చేసినోళ్లమవుతాం.
- అన్ని మతాల సాంప్రదాయాలను గౌరవించండి.
- భక్తుల మనోభావాలు దెబ్బతీయడం కాదా?
- తప్పులు నువ్వు చేసి నీ స్వార్థం కోసం దళితులను వాడుకుంటావా?.
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 27 : తిరుమలకు జగన్ రావొద్దని మేం అన్నట్లు జగన్ మాట్లాడుతున్నారు. శ్రీవారిపై భక్తి ఉండే ఎవరికైనా తిరుమల వెళ్లే స్వేచ్ఛ ఉంది. ఇతర మతాలకు సంబంధించిన వారెవరైనా తిరుమలకు వెళ్తే అక్కడి సాంప్రదాయాలు పాటించాలి, గౌరవించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సచి వాలయంలో శుక్రవారం సిఎం విలేకరులతో మాట్లాడుతూ... సాంప్రదాయాలను పాటించడం ఎన్నో దేవాలయాల్లో ఉంది. తిరుమలకు రావొద్దని జగన్ కు ఎవరూ చెప్పలేదు. డిక్లరేషన్ ఇవ్వాల్సి వస్తుందన్న కారణంతోనే జగన్ రాలేదు.

మిగతా 2లో



# నా మతం సమానత్వం

- అన్ని మతాలను గౌరవిస్తా.!
- నాలుగు గోడల మధ్య బైబిల్ చదువుతానన్న జగన్.
- 15 సార్లకు పైగా తిరుమలకు వెళ్లానన్న మాజీ సీఎం.
- తనను డిక్లరేషన్ అడుగుతున్నారని మండిపాటు.
- చంద్రబాబును బీజేపీ పెద్దలు ఎందుకు వెనకేసుకొస్తున్నారని ప్రశ్న.
- చంద్రబాబు పాపాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయన్న జగన్.

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి సెప్టెంబర్ 27: తన కులం ఏందో అందరికీ తెలుసని వైసీపీ అధినేత జగన్ అన్నారు. తిరుమల వెళతానని చెబితే... తన మతం ఏందని అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో నాలుగు గోడల మధ్య తాను బైబిల్ చదువుతానని... బయటకు వెళ్తే హిందూ, ఇస్లాం, సిక్కు సాంప్రదాయాలను తాను గౌరవిస్తానని, అనుసరిస్తానని చెప్పారు. తన మతం మానవత్వమని డిక్లరేషన్ లో రాసుకుంటే రాసుకోండని అన్నారు. ముఖ్యమంత్రిగా నాన్నగారు ఐదేళ్లు శ్రీవారి బ్రహ్మోత్సవాలను వస్త్రాలకు సమర్పించారని... సీఎంగా తాను కూడా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించానని చెప్పారు. తన మతం ఏందో వాళ్లకు తెలియదా? నా కులం ఏందో తెలియదా? అని ప్రశ్నించారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శనం చేసుకుని తాను పాదయాత్రను ప్రారంభించానని... పాదయాత్ర పూర్తయిన తర్వాత తిరుమలకు నడకమార్గంలో వెళ్లి స్వామిని దర్శించుకున్నానని జగన్ చెప్పారు.

మిగతా 2లో

# టీటీడీ కీలక నిర్ణయం.. తిరుమలలో బోర్డులు ఏర్పాటు.!

- -జగన్ తిరుమల పర్యటన ప్రకటనతో తెరపైకి డిక్లరేషన్ అంశం.
- -హిందూయేతరులు పాటించాల్సిన నిబంధనలతో బోర్డులు.
- -టీటీడీ నిబంధనలు తప్పక పాటించాల్సిందేనన్న సీఎం చంద్రబాబు.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 27: వైసీపీ అధినేత జగన్ తిరుమల పర్యటనకు వెళతానని ప్రకటన వెలువడగానే, అన్యమతస్తులు-డిక్లరేషన్ అంశం తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే ఇతర మతాల వారి కోసం బోర్డులు ఏర్పాటు చేయనుంది. అన్యమతస్తులు తిరుమల వచ్చినప్పుడు పాటించాల్సిన నియమ నిబంధనలను ఆ బోర్డుల్లో పొందుపరచనున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్, ఏటీసీ సర్కిల్, గోకులం గెస్ట్ హౌస్ వద్ద ఈ బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. శ్రీవారి సన్నిధికి వెళ్లే ప్రతి ఒక్కరూ టీటీడీ నిబంధనలు పాటించాల్సిందేనని సీఎం చంద్రబాబు ఇప్పటికే ట్వీట్ చేసిన నేపథ్యంలో... టీటీడీ బోర్డుల ఏర్పాటు నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది.

# జగన్ హయాంలోనే కల్తీ జరిగింది.!

## -ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల.



ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 27: తిరుమల లడ్డూ కల్తీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ హయాంలోనే తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని ఆమె అన్నారు. పవిత్రమైన లడ్డూలో జంతువుల కొవ్వు ఉన్నట్టు ల్యాబ్ పరీక్షల్లో నిర్ధారణ అయిందని చెప్పారు. ఈ దారుణ ఘటనపై ప్రజలకు నిజానిజాలు తెలియాల్సి ఉందని అన్నారు. లడ్డూ కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తాను లేఖ రాశానని తెలిపారు. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకుని విచాణ జరపాలని సీజేఐని కోరామని చెప్పారు. తిరుమల డిక్లరేషన్ రూల్ అందరికీ వర్తిస్తుందని... ప్రతి ఒక్కరూ రూల్స్ పాటించాల్సిందేనని అన్నారు.

2లో

# గనులశాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డికి రిమాండ్.!

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 27:
గనుల లీజులో అక్రమాలు చేశారనే ఫిర్యాదుతో ఈ నెల 11న వెంకటరెడ్డిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి, గురువారం రాత్రి హైదరాబాద్‌లో అరెస్టు చేశారు.

గనులశాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డికి ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. వెంకటరెడ్డిని విజయవాడ జైలుకు ఏసీబీ అధికారులు తరలించారు. అక్టోబర్ 10 వరకు రిమాండ్ విధించింది. గురువారం రాత్రి హైదరాబాద్‌లో వెంకటరెడ్డిని ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. గనుల లీజులో అక్రమాలు చేశారనే ఫిర్యాదుతో ఈ నెల 11న వెంకటరెడ్డిపై కేసు నమోదు చేసిన అధికారులు, గురువారం అరెస్టు చేసి, విజయవాడకు తరలించి కోర్టులో హాజరుపర్చారు.

ఈ కేసులో ఏ1గా వెంటరెడ్డి సహా ఏడుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. వైఎస్సార్సీపీ సీనియర్ నేతలు గత ఐదేళ్లు సాగించిన ఇసుక, ఖనిజ, గనుల దోపిడీకి వెన్నుదన్నుగా నిలిచారని ఫిర్యాదులు వచ్చాయి. జేపీవీఎల్, జీసీకేసీ, ప్రతిమ సంస్థలకు అనుచిత లబ్ధి చేకూర్చారని ఆరోపణలు ఉన్నాయి. జగన్ హయాంలో ఇసుక విధానం ముసుగులో ఏకంగా 2 వేల 5 వందల 66 కోట్ల రూపాయలు దోచేసినట్లు ఏసీబీ దర్యాప్తులో తేలింది. గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు, అవకతవకలకు పాల్పడ్డారనే అభియోగాలపై కొన్నాళ్ల కిందటే రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ను



సస్పెండ్ చేసింది. అప్పటి నుంచి వెంకటరెడ్డి ఆచూకీ లభించలేదు. తాజాగా ఆయన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు నిలిపివేత..!

-ఏపీ సర్కార్ నిర్ణయం, ఉత్తర్వులు జారీ.

ఏపీలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

-గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేపట్టాలన్న గత సర్కార్ ఇచ్చిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది..

-ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ




2లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# విద్యార్థులు సమతుల్య ఆహారాన్ని సేవించండి.

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 27: మాతా శిశు సంరక్షణ కోసం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో పోషణ్ అభియాన్ మాసోత్సవాలు నిర్వహిస్తామని ప్రతి ఒక్కరూ సమతుల్య ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో జాతీయ పోషణ్ మాసోత్సవాలలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోజువారి ఆహారంలో సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు శారీరక, మానసిక ఎదుగుదల కొరకు మంచి పౌష్టిక ఆహారాన్ని సేవించాలన్నారు. సమాజంలో గౌరవించబడాలంటే ఐదు 'వ' కారాల తో కూడిన ప్రవర్తన ఉండాలని కలెక్టర్ సూచించారు. వస్త్రేనా వపుషా వాచా విద్య యా వినయైన చ వ కారైహి పంచ బి ర్యుక్తః న రో భవతి పండితః అనగా ఒక వ్యక్తి వస్త్రధారణ ఇతరులకు ఇబ్బంది పెట్టేలా ఉండకూడదు, సానుకూల ఆలోచనలు, అర్థవంతంగా నేర్చుకున్న విద్య, వినయ విధేయతలతో కూడిన సత్ప్రవర్తన కలిగి ఉండి మంచి ఆహారం తీసుకోవడం ద్వారా చక్కటి ఆరోగ్యం కలిగి వుండి అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతారని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, పోషకాహార లోపాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పోషకాహార స్టాళ్లను సందర్శించి వివిధ రకాలైన చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. పోషకాహారాలతో కూడిన పదార్థాలు తీసుకోవడం వల్ల రక్త నివారణ, దృఢత్వం కలిగి ఉంటారని ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి, సిడిపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు 2,63,316 రూ" విరాళాన్ని అందజేసిన దూదేకుల సంక్షేమ సంఘం.



ఆంధ్ర ప్రగతి మంగళగిరి సెప్టెంబర్ 27: శుక్రవారం ఉదయము మంగళగిరిలోని కరకట్ట నందు గల మంత్రి లోకేష్ నివాసం నందు మంత్రి వర్యులు నారా లోకేష్ కు ఆంధ్రప్రదేశ్ దూదేకుల/నూర్ బాష్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 2,63,316 అక్షరాలా రెండు లక్షల అరవై మూడు వేల మూడు వందల పదహారు రూపాయలు విరాళం గా అందించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు పీర్ మహమ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బాబన్ , రాష్ట్ర కోశాధికారి దస్తగిరి పర్ల, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోస్తాంధ్ర ఏరియా సుభాన్ , రాష్ట్ర యువత అధ్యక్షుడు మస్తాన్, సీనియర్ నాయకులు లాల్ వజీర్ , గుంటూరు జిల్లా, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్సులు ఖాజావలి, కాసిం , ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఇబ్రహీం, గుంటూరు నాయకులు ఆదాం షఫీ, ఐరన్ నాగూర్, మాజీ యూత్ ప్రెసిడెంట్ అరిఫ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు పీర్ మహమ్మద్ మాట్లాడుతూ.. మా సంఘంలోని వివిధ జిల్లాల నాయకుల ఆర్థిక సహకారంతో ఇప్పుడు మీరు వరద బాధితులను ఆదుకోవడం జరిగిందని , అంతేకాకుండా ఇంతకుముందు మా యూత్ నాయకుల,పెద్దల సహకారంతో, మా సొంత ట్రస్టు ద్వారా కూడా ప్రత్యక్షంగా బాధితులకు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు.

# దసరా తరవాత కుంకీ ఏనుగులు

(మొదటి పేజి తరువాయి)

కర్ణాటక వెళ్లి ఆ రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేతో చర్చించగానే ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఏపీలో ప్రస్తుతం 23 శాతం అటవీ ప్రాంతం ఉందని.. ఇది 50 శాతానికి పెంచాలని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ప్రస్తుతం అటవీ శాఖ నిర్వహిస్తున్న క్యాంపులో ఉన్న ఏనుగులు వయసు మీరిన కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. అందుకే అదనంగా కొన్ని కుంకీ ఏనుగులు పంపాలని కర్ణాటకను కోరామన్నారు. వీటి ద్వారా ఏపీలోని చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో ఏనుగుల దాడుల సమస్యను అరికట్టే అవకాశం ఉందని తెలిపారు. సరిహద్దు అటవీ ప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లింగ్ లాంటి సమస్యలు సంయుక్తంగా ఎదుర్కోవాల్సి ఉంది. అటవీ అంశాలతో పాటు రాష్ట్రాల మధ్య సరిహద్దు సవాళ్లు చాలా ఉన్నాయి.. వాటిని పరిష్కరించుకోవాలి. అటవీ సంరక్షణలో కర్ణాటక ఐటీని కూడా విస్తృతంగా వినియోగిస్తోంది. పర్యటకంగానూ అటవీ ప్రాంతాన్ని సమర్థంగా వినియోగించుకుంటున్నారు. సహజ వనరులను భవిష్యత్ తరాలకు అందించేలా ఇరు రాష్ట్రాలు పని చేయాల్సి ఉందని పవన్ తెలిపారు. దసరా తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మావటిలతో సహా నాలుగు కుంకీ ఏనుగులను పంపడానికి సిద్ధంగా ఉన్నామని కర్ణాటక మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రే తెలిపారు.. ఈ భేటీలో రెండు రాష్ట్రాల అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.. అనంతరం మీడియాతో ఈశ్వర్ బి. ఖండ్రే.. ఈ ఎంఓయూ కి సహకరించిన ఇరు రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.. ఎంఓయూ ద్వారా స్మగ్లింగ్ ను అరికట్టడానికి ఉపయోగపడుతుందన్నారు ఈశ్వర్.. ఏనుగుల దాడి అంశంలో కుంకీ ఏనుగులు బాగా ప్రావీణ్యం కలిగిన మావటీలతో అందిస్తామని వెల్లడించారు.. ఆంధ్రప్రదేశ్‌లో కర్ణాటక మావటీలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.. మా దగ్గర ఉన్న ఫారెస్ట్ గవర్నెన్స్ ట్రాకింగ్ టెక్నాలజీ ఏపీకి ఇవ్వడానికి మేం అంగీకరించామని తెలిపారు.. ఎకో టూరిజంలో ఉన్న అవసరాలను మేం గుర్తించి.. రెండు రాష్ట్రాల మధ్య ఒక ఒప్పందానికి వచ్చామని తెలిపారు.. అటవీ సంపదను, వన్యప్రాణులను కాపాడుకోవడం కోసం ఈ ఎంఓయూ చేసుకున్నాం అన్నారు.. ఇక, కుంకీ ఏనుగులను ఏపీకి పంపించడానికి మేం సిద్ధంగా ఉన్నాం.. దసరా తర్వాత మావటీలతో సహా నాలుగు కుంకీ ఏనుగులను పంపడానికి రెడీగా ఉన్నామని కర్ణాటక మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రే వెల్లడించారు.

# గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు నిలిపివేత..!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 27 గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు బంద్ కానున్నాయి. గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేపట్టాలన్న గత సర్కార్ ఇచ్చిన నిర్ణయాన్ని ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా జీవో జారీ చేశారు. గ్రామ సచివాలయాల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల విధానం తీసుకొచ్చింది. స్థానికంగా ప్రజలు గ్రామాల్లో రిజిస్ట్రేషన్లు చేసుకునే వ్యవస్థలను ఏర్పాటు చేసింది. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత%
ొ% గత ప్రభుత్వ నిర్ణయాలపై సమీక్ష చేస్తోంది. ఇందులో భాగంగా%ొ% గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల వ్యవస్థను రద్దు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ విధానానికి క్రయ, విక్రయదారుల నుంచి స్పందన తక్కువగా ఉందని గుర్తించారు. గడిచిన రెండేళ్లలో సుమారు 3700 గ్రామ సచివాలయాల్లో ఈ విధానం ప్రారంభించారు. అయితే ఇప్పటివరకూ 5 వేల రిజిస్ట్రేషన్లే జరిగాయని లెక్కలు చెబుతున్నాయి. వీటి వల్ల అదనంగా ఖర్చు, మానవ వనరుల వృథాతో పాటు సాంకేతిక సమస్యలు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ నివేదకను సమర్పించారు. గ్రామాల్లోని సచివాలయాల్లో దస్తావేజుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నామమాత్రంగా సాగుతోందని నివేదిలో ప్రస్తావించినట్లు తెలిసింది. దీని అమలు కోసం గ్రామ సచివాలయాల్లో పనిచేసే డిజిటల్ అసిస్టెంట్లకు ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇచ్చింది. పంచాయతీ కార్యదర్శులకు రిజిస్ట్రేషన్ చేసే అధికారాలు కల్పించింది. అయితే కేవలం ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు మాత్రమే ఎక్కువగా సచివాలయాల్లో జరిగాయి. అంతేతప్ప సాధారణంగా జరిగే భూముల క్రయ, విక్రయ దస్తావేజుల రిజిస్ట్రేషన్లు జరగడం లేదని ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లింది. దీంతో కూటమి ప్రభుత్వం గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల వ్యవస్థకు చెక్ పెట్టాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్లను బంద్ చేస్తూ తాజాగా రెవెన్యూ శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయండి.

**-జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల,సెప్టెంబర్ 27: జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ టూరిజం అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ క్విజ్ పోటీలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవంలో జాయింట్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకంగా అభివృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయని వీటన్నింటినీ మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని టూరిజం అధికారులను సూచించారు. జిల్లాలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, ప్రఖ్యాతిగాంచిన గుహ సంపదలు ఉన్నాయని వాటన్నింటినీ ప్రోత్సహించి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే పర్యాటక రంగంపై అవగాహన పెంపొందించుకోవాలని జేసి సూచించారు. పర్యాటక రంగం ద్వారానే ప్రపంచంలోని అన్ని దేశాలు శాంతి మరియు ఆర్థికంగా అభివృద్ధి చెందాయన్నారు. అలాగే ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక మందికి ఉపాధి అవకాశాలు లభ్యమవుతున్నాయని జాయింట్ కలెక్టర్ వివరించారు. పర్యాటక రంగం వల్ల ఆదాయం వనరులు సమకూరి దేశ వృద్ధిరేటు పెరుగుతోందన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా విద్యార్థులలో జిల్లాలోని ప్రధాన దేవాలయాలు, చారిత్రాత్మక ప్రదేశాలు, కట్టడాలు తదితర అంశాలలో వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించామన్నారు. పర్యాటక రంగ అభివృద్ధి అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రముఖ పర్యటక ప్రదేశాలను ఏడు టూరిజం సర్క్యూట్లుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఒకటవ సర్క్యూటివ్ గా నవనందులు, రెండవ సర్క్యూటివ్ గా మహానంది, పచ్చర్ల, సర్వనర్సింహస్వామి ఆలయం, మూడవ సర్క్యూటివ్ గా ఓంకారం, వైయస్సార్ స్మృతి వనం, బైర్లూటి, నాల్గవ సర్క్యూటివ్ గా అహోబిలం నవ నర్సింహులు, ఐదవ సర్క్యూటివ్ గా యాగంటి, నవాబ్ బంగ్లా, బెలూమ్ గుహలు, ఆరవ సర్క్యూటివ్ గా నందవరం, కొత్తూరు సుబ్బరాయుడు, ఏడవ సర్క్యూటివ్ బిలస్వర్గం గుహలు, వాల్మీకి గుహలు, ఆర్ఎస్ రంగాపురం దేవస్థానంలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. సంగమేశ్వరం, శ్రీశైలం వద్ద ఐకానిక్ టూరిస్ట్ కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. అనంతరం స్వదేశీ దర్శన్ 2.0 ఛాలెంజ్ డెస్టినేషన్ జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. క్విజ్ పోటీలలో గెలుపొందిన వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు ప్రధానం చేశారు.

# నా మతం సమానత్వం

(మొదటి పేజి తరువాయి)

15 సార్లకు పైగా తాను తిరుమలకు వెళ్లానని... అలాంటి తనను డిక్లరేషన్ ఇవ్వాలని అడుగుతున్నారని మండిపడ్డారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తుండటం దుర్మార్గమని చెప్పారు. ఇంత జరుగుతున్నా చంద్రబాబును బీజేపీ పెద్దలు ఎందుకు మందలించడం లేదని... ఆయనను ఎందుకు వెనకేసుకొస్తున్నారని ప్రశ్నించారు. నెయ్యి ధరను పెంచి, హెరిటేజ్ సంస్థ నుంచి నెయ్యిని సరఫరా చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని జగన్ ఆరోపించారు. చంద్రబాబు పాపాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని చెప్పారు. చంద్రబాబే తప్పు చేసి, ఆయనే సిట్ వేస్తారని విమర్శించారు. మాజీ సీఎం అయిన తనకే ఇన్ని ఇబ్బందులు కలిగిస్తే... సామాన్య దళితుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. హిందూయిజం అంటే మానవత్వాన్ని చూపించడమని చెప్పారు. ఇది రాక్షస రాజ్యం.. తిరుమల వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. తన రాజకీయ జీవితంలో ఇంత దుర్మార్గమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని వైసీపీ అధినేత జగన్ మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి అయిన తాను తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి వెళ్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు. దేవుడి దగ్గరకు వెళ్తుంటే అడ్డుకునే కార్యక్రమాన్ని ఎప్పుడూ చూడలేదని చెప్పారు. జగన్ తో పాటు వెళ్లేందుకు అనుమతి లేదని వైసీపీ నేతలకు నోటీసులు ఇచ్చారని దుయ్యబట్టారు. ఇది రాక్షస రాజ్యం కాదా? అని ప్రశ్నించారు. లడ్డూ అంశాన్ని డైవర్ట్ చేసేందుకే ఇలా చేస్తున్నారని అన్నారు. వంద రోజుల ప్రభుత్వ పాలన వైఫల్యాల నుంచి ప్రజలను డైవర్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా బీజేపీ శ్రేణులను పిలిపించారని... ఇది బీజేపీ పెద్దలకు తెలుసో? తెలియదో? అని జగన్ చెప్పారు. తిరుమలకు అనుమతి లేదంటున్నారని... మాజీ సీఎంకు స్వామిని దర్శించుకునే హక్కు కూడా లేదా? అని ప్రశ్నించారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అడ్డగోలుగా తప్పుడు ప్రచారం చేసి దేవుడి పవిత్రతను దెబ్బతీశారని దుయ్యబట్టారు. రాజకీయ దురుద్దేశంతోనే జంతు కొవ్వు కలిసిందని ప్రచారం చేశారని అన్నారు. తిరుమల లడ్డూ విశిష్టతను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అబద్ధాలను ఆధారాలతో సహా నిరూపిస్తామని చెప్పారు. తప్పులు చేయలేని విధంగా టీటీడీ వ్యవస్థ ఉంటుందని జగన్ చెప్పారు. ప్రసిద్ధిగాంచిన వ్యక్తులే టీటీడీ బోర్డులో ఉంటారని... వారే నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు. టీటీడీ టెండర్ల ప్రక్రియలో బోర్డుకు ప్రమేయం ఉండదని చెప్పారు. టెండర్లలో తక్కువ కోట్ చేసిన వారికే ఆర్డర్లు ఇస్తారని తెలిపారు. టీటీడీ చరిత్రలో తొలిసారి లడ్డూ శాంపిల్ ను గుజరాత్ లోని ల్యాబ్ కు పంపించారని అన్నారు.

# జగన్ ను తిరుమల రావొద్దని ఎవరన్నారు ?

(మొదటి పేజి తరువాయి)

ప్రజాజీవితంలో ఉండే అందరం కొన్ని సాంప్రదాయాలు పాటించాలి. సమాజంలో ఏ మతానికైనా కొన్ని సాంప్రదాయాలు, ఆచారాలు ఉంటాయి..వాటిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి. దేవుని ఆచారాలు, సాంప్రదాయాలకంటే వ్యక్తులు గొప్పకాదు. వాటిని ధిక్కరించేలా ఎవరూ ప్రశ్నించకూడదు.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జగన్ తీరుపై ధ్వజమెత్తారు.

'తిరుమల హిందువులకు అతిపెద్ద పుణ్యక్షేత్రం, దివ్యక్షేత్రం. ఒక్కసారైనా శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోవాలని అనుకుంటారు. తిరుమల పుణ్యక్షేత్రం ఏపీలో ఉండటం మన అదృష్టం. ఆ పుణ్యక్షేత్ర పవిత్రను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. తిరుమల వెళ్లినప్పుడు నియమాలు, ఆచారాలు, సాంప్రదాయాలు పాటించకపోతే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయి. కానీ నిర్లక్ష్యంగా జగన్ మాట్లాడటం సబబు కాదు. గతంలో డిక్లరేషన్ ఇవ్వకుండా వెళ్లాను..ఇప్పుడు కూడా వెళ్తా అని అంటున్నాడు. ఇంతకముందు నిబంధనలు అతిక్రమించావు...ఇప్పుడు కూడా మళ్లీ అతిక్రమిస్తావా? అతిక్రమించి బెదిరించి లోపలికెళితే అది చట్టం అవుతుందా? చట్టాలు చేసే శాసనసభ్యులం మనమే వాటిని గౌరవించకపోతే ప్రజలు ఎలా గౌరవిస్తారు? రౌడీయిజం చేస్తామంటే కుదరదు. ఇతర మతస్తులు ఎవరొచ్చినా తిరుమలలో డిక్లరేషన్ ఇచ్చి వెళ్లారు. నాలుగు గోడల మధ్య బైబిల్ చదవుతా అన్నాడు...బయటకు వెళ్తే ఇతర మతాలను గౌరవిస్తా అన్నాడు. నియమాలు ఉల్లంఘించకుండా పాటిస్తే గౌరవించినట్లు అవుతుంది. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నన్ను ఎవరూ అడగలేదు...ఇప్పుడెందుకు అడుగుతారని ఎదురు ప్రశ్నించడం సమంజసం కాదు. జగన్ బైబిల్ చదవడంలో తప్పులేదు. నేను కూడా చర్చికి, మసీదులకు వెళ్లినప్పుడు అక్కడి సాంప్రదాయాలు తప్పకుండా పాటిస్తా, గౌరవిస్తా. మతసామరస్యాన్ని కాపాడతాం..సొంత మతాన్ని అనుసరిస్తాం' అని అన్నారు.

'మానవత్వం అని మాట్లాడుతున్నాడు... మానవత్వానికి, మతసామరస్యానికి చాలా తేడా ఉంది. పాబ్లో ఎస్కోబార్ లాగా జగన్ లీలలు కూడా ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి. ఎస్కోబార్ కు, జగన్ కు పెద్ద తేడా లేదు. చెప్పిన అబద్ధాలు పదేపదే చెప్తూ సొంత పత్రిక, బ్లూ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. నెయ్యిలో కల్తీనే జరగలేదని ఈవో చెప్పారని అబద్ధాలు చెప్తున్నాడు. ఈఓ పదేపదే చెప్పారు...ఏఆర్ కంపెనీ 8 ట్యాంకులు పంపితే అందులో 4 ట్యాంకులు వాడారు... పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో 4 నాలుగు ట్యాంకర్లకు సంబంధించిన నెయ్యిని ల్యాబ్ కు పంపారు. ఎన్డీడీబీ ఇచ్చిన రిపోర్టును కూడా తప్పుపడుతున్నారు. నెయ్యి కల్తీ అయ్యిందన్న రిపోర్టును బయటపెట్టకపోతే మేము తప్పు చేసినట్లు కాదా? దేవుడు మమ్మల్ని ఎలా క్షమిస్తారు? తెలిసీతెలీక తప్పులు జరిగాయని క్షమించాలని ప్రతి ఏటా ఆగస్టు 15 తర్వాత పవిత్ర ఉత్సవాలు చేస్తారు. కానీ నెయ్యి కల్తీ జరగడంతో ఇటీవల సంప్రోక్షణ, శాంతియాగం చేశారు.' అని సీఎం వివరించారు.

'గతంలో ఉన్న టెండరు నిబంధనలు ఎందుకు మార్చారో సమాధానం చెప్పాలి. వ్యాపారులను ప్రోత్సహించి రివర్స్ టెండరింగ్ లో తక్కువ రేటుకే వస్తుందని అపవిత్రం చేశారు. భక్తులు కూడా చాలా సార్లు చెప్పారు...అన్నప్రసాదం, ప్రసాదం బాగోలేదని చెప్పారు. నాసిరకం పదార్థాలు వాడి తప్పుడు పనులు చేశారు. అందుకే అన్ని దేవాలయాల్లో ప్రక్షాళన చేపట్టాం. రామతీర్థంలో రాముడి తల తీస్తే నిందితులను పట్టుకుని శిక్షించలేదు. అంతర్వేదిలో రథం తగలబడితే వాస్తవాలు బయటపెట్టలేదు. కనకదుర్గమ్మ గుడిలో వెండి సింహాలు దొంగిలిస్తే చర్యలు తీసుకోలేదు. ఇటీవల అనంతపురం జిల్లాలోని హనకనహల్ లో ఈశ్వర్ రెడ్డి అనే వైసీపీ కార్యకర్త రథాన్ని తగలెట్టారు. మతసామరస్యాన్ని దెబ్బతీస్తే మిన్నుకుండిపోవాలా? జగన్ లాంటి వ్యక్తులకు రాజకీయాల్లో ఉండే అర్హత ఉందా? భక్తుల మనోభావాలు దెబ్బతీసే అధికారం ఎవరిచ్చారు.? ఇంట్లో కూర్చుని నెపం ఇతరులపై వేస్తున్నారు. డిక్లరేషన్ పై సంతకం పెట్టడం ఇష్టం లేక తిరిగి దౌర్జన్యంగా మాట్లాడుతున్నారు.' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

'త్వరలో కొత్త చట్టం కూడా తీసుకొస్తాం...దీని ప్రకారం ఎవరు ఏ ప్రార్థనాలయాలకు వెళ్లినా అక్కడి సాంప్రదాయాలు గౌరవించాల్సిందే. మాజీ ముఖ్యమంత్రినే రానివ్వకుంటే దళితులను రానిస్తారా అని మాట్లాడుతున్నారు. దళితులను రానివ్వరని ఎవరు చెప్తున్నారు. నీ స్వార్థం కోసం దళితులను వాడుకుంటావా? తిరుమల వెళ్లడం ఇష్టంలేకే వివిధ రకాలుగా బురదజల్లుతున్నారు. జగన్ చెప్పే మాటలకు విశ్వసనీయత ఉండదు. ఒక దేవుడి భక్తుడిగా చెప్తున్నా...ఆ 4 ట్యాంకుల కల్తీ నెయ్యి వాడకుండా ఉంటే చాలా సంతోషించేవాడిని. అవి వాడినందునే బాధపడుతున్నా... మనోవేదనతో ఉన్నా. వెంకటేశ్వరునికి అపచారం తలపెట్టారు. 4 ట్యాంకుల నెయ్యిని ఎందుకు వెనక్కి పంపారని మాట్లాడుతున్నారు...మరి అంతక ముందు వరకూ వాడారు కదా? టెస్టులో తేలింది కాబట్టి వెనక్కి పంపాం. టీటీడీలో వరల్డ్ క్లాస్ ల్యాబ్ ఏర్పాటు చేస్తాం. పవిత్రతకు ఏం చర్యలు తీసుకోవాలో అన్నీ చేస్తాం. అపచారాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. భక్తుల మనోభావాలు దెబ్బతీస్తామంటే కుదరదు' అని స్పష్టం చేశారు.

పందికొవ్వు బంగారం అని జగన్ కు సంబంధించిన మరో మనిషి మాట్లాడుతారు. బంగారంలాంటి పందికొవ్వు తెచ్చి రాగిలాంటి నెయ్యిలో కలుపుతారా అంటారు. ఇలాంటి మాటలు మనోభావాల దెబ్బతీయవా.? మీరు ఏం మాట్లాడినా భరించాలా.? ఒక్క తిరుమలే కాదు టీటీడీ ఆధ్వర్యంలో నడిచే దేవాలయాల్లో నిబంధనలు పాటించాలి. దేశంలో మత సామరస్యం కాపాడటానికి సెక్యులరిజం విధానాన్ని తెచ్చారు...మనోభావాలు దెబ్బతీయడానికి కాదు. నేను కూడా ఏదైనా దేవాలయంలో సాంప్రదాయాలు పాటించడం ఇష్టం లేకపోతే వెళ్లను. ముఖ్యమంత్రిగా ఉండి చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినందుకు జగన్ సిగ్గుపడాలి. చట్టాలు గౌరవించి, రాజ్యాంగం అతిక్రమించబోమనే ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తాం. సాంప్రదయాలు గౌరవించి, పాటించడానికి ముఖ్యమంత్రి మొదటి వ్యక్తిగా ఉండాలి. అడల్ట్రేషన్ టెస్టులు చేయడం వల్ల 18 సార్లు వెనక్కిపంపామని చెప్తున్నారు... ఎక్విప్ మెంట్ లేకుండా ఎలా చేస్తారు.? వివిధ ప్రాంతాలకు సంబంధించిన వారిని టీటీడీ బోర్డు మెంబర్లుగా పెట్టడం తప్పుకాదు...దాన్ని జంబో బోర్డుగా మార్చడం తప్పు. జాయింట్ ఈఓను ఏ సర్వీస్ తో పెట్టారు. తిరుమలలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ వేశాం. పదే పదే అబద్ధాలు తిరిగి చెప్తున్నారు. తెలిసో, తెలీక తప్పులు జరిగితే క్షమించమనడానికి దేవుడికి పూజ చేస్తారు. నువ్వు కూడా తెలిసో తెలీక తప్పులు చేస్తే విచారం వ్యక్తం చేయి... అలాంకాకుండా ఎదురుదాడి చేస్తావా.? వెంకటేశ్వరస్వామికి అపచారం చేసిన వాళ్లను నేను క్షమించాలా...అప్పుడు నన్ను దేవుడు క్షమిస్తారా.? వాళ్ల అపచారాలను నేను శభాష్ అనాలా.? వాళ్ల తప్పులను నేను కప్పిపుచ్చాలా.? సెక్యులర్ దేశంలో ఇలాంటి పరిణామాలు జరగడానికి కారణం జగన్ లాంటి వ్యక్తులే' అని సీఎం చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 28 సెప్టెంబర్ 2024

# నష్టపోయిన కంది రైతులను ఆదుకోవాలి.

**-పిన్నాపురం సోలార్ కంపెనీ దౌర్జన్యం నశించాలి.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 27: పిన్నాపురం గ్రామంలో సోలార్ కంపెనీ యాజమాన్యం రైతులు వేసుకున్న కంది పంటను బుల్డోజర్లతో దౌర్జన్యంగా దున్నివేయడం, రైతులకు చేతికి వచ్చిన కంది పంటను దున్ని వేయడం, రైతుల గొంతు కోయడమే అని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాజశేఖర్ రైతు సంఘం సీనియర్ నాయకులు సుబ్బరాయుడు,సురేష్,బాల వెంకట్, ప్రసాద్ లు మరి కొంతమంది రైతులతో కలిసి శుక్రవారం నంద్యాల ఆర్డీవో మల్లికార్జున రెడ్డికి శుక్రవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు, ఆరు సంవత్సరాలకాలం నుండి పిన్నాపురం గ్రామ రైతుల పొలాలు సోలార్ పవర్ ప్రాజెక్టుకు దౌర్జన్యంగా తీసుకున్నారు. కానీ పొలాలకు ఇంతవరకు నష్టపరిహారం చెల్లించడంలో తీవ్ర జాప్యం జరుగుతుండడం వల్ల, కొంతమంది రైతులకు నష్టపరిహారం ఇచ్చారు.ఇంకొంతమంది రైతులకు ఇవ్వలేదు. ఎపి రైతుసంఘంగా, అనేకసార్లు గ్రామ సభలు నిర్వహించాలని,రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, అధికారులకు ఎమ్మెల్యేలకు విన్నవించినా పట్టించుకోవడంలేదని అన్నారు.కానీ బీడుగా ఉన్నటువంటి భూముల్లో కంది సాగు చేసుకుంటూన్న పొలాల్లో, ఇప్పుడు కంది పంట చేతికి వచ్చే సమయంలో బుల్డోజర్లతో దౌర్జన్యంగా ప్రొక్లైన్లతో పంటను నాశనం చేసి రాక్షస ఆనందం పొందుతున్నారని ఇలాంటి చర్యలకు పాల్పడిన సోలార్ కంపెనీ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని, నష్ట పోయిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని,ఇంకా ఉన్నటువంటి కంది పంటను కోసుకోవటానికి రెండు నెలల సమయం ఇవ్వాలని,లేని యెడల,ఏపీ రైతు సంఘం, ప్రజాసంఘాలతో కలిసోచ్చే పార్టీలను కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిన్నాపురం గ్రామ రైతులు వెంకటేశ్వర్లు,ఎస్ వెంకటసుబ్బయ్య,వెంకట్ నాయుడు, కాంతు నాయుడు, వెంకట్రాముడు తలారి లక్ష్మన్న లతో పాటు పిన్నాపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు 10వేలరూపాయల రసీదును అందజేసిన ఎగ్జిబిషన్ శ్రీను చౌదరి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 27: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పిలుపుమేరకు నంద్యాల ఎగ్జిబిషన్ శీను చౌదరి సీఎం రిలీఫ్ ఫండ్ కు (విజయవాడ వరద బాధితుల కోసం) ఎస్బిఐ బ్యాంకులో వేసిన 10,000 రూపాయల రసీదును మంత్రి ఫరూక్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వరదలు రావడం చాలా బాధాకరమైన విషయమని , చాలామంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వారికోసం మా వంతు సహాయార్థం ఈ 10,000 అమౌంట్ ని సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేస్తున్నామని తెలియజేశారు అనంతరం ఎన్ఎండి ఫరూక్ వారిని అభినందించడం జరిగింది. అందరూ ఇలా ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు వరద బాధితులకు అందించాలని పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో మిట్నాల రవి చౌదరి పాల్గొన్నారు.

# స్టార్ గార్డెన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్ , తులసి రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 27:నంద్యాల పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ దగ్గర పద్మావతి నగర్ రోడ్డులో రఫీ ఏర్పాటు చేసిన స్టార్ గార్డెన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , రాష్ట్ర మార్క్ఫెడ్ మెంబర్ తులసి రెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించడం శుభపరిణామణి . నాణ్యమైన భోజనాన్ని ప్రజలకు అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన స్టార్ గార్డెన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఓనర్ రఫీ కి శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం ముఖ్య అతిథులకు శాలువాతో సత్కరించడం జరిగింది.

# తిరుమల లడ్డు ను అపవిత్రం చేసిన దోషులను వెంటనే శిక్షించాలి




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 27 :
నంద్యాల జిల్లా వాసవి సేవా దళ్ అధ్యక్షుడు బింగుమళ్ళ శ్యామ్ సుందర్ గుప్త, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు కండె శ్యామ్ సుందర్ లాల్, బన్నూరు మోహన్ ల ఆధ్వర్యంలో తిరుమల లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన దోషులకు శిక్షించాలని అలాగే హిందూ దేవాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అన్యమతస్తులను వెంటనే తొలగించాలని, తిరుమల పవిత్రతను కాపాడాలని కోరుతూ దాదాపు 500 మంది ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులతో గాంధీ చౌక్ నుండి శ్రీనివాస నగర్ సెంటర్ వరకు దీపాలతో, ప్లే కార్డ్స్ తో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైల్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి ప్రసాద్,కోశాధికారి గెలివి శేఖర్, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భావనసి మహేష్, ఆయుస్ యోగ నిర్వాహకుడు కండె ఆనంద్ గురూజీ, మండి మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణాంజనేయులు, డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ కార్యదర్శి ప్రసాద్, క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ, వైశ్య యువజన సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్, నూనెపల్లె వైశ్య యువజన సంఘం అధ్యక్షుడు నాగరాజు, బిజెపి పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, వాసవి దీక్ష మండలి అధ్యక్షుడు రమేష్, వాసు వీఆర్పే సంఘం ప్రధాన కార్యదర్శి రామసేషు, కోశాధికారి మధు,ఆర్యవైశ్య సేవా కేంద్రం అధ్యక్షుడు పాండురంగయ్య, వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు ఇందుమతి, వాసవి క్లబ్ అధ్యక్షురాలు శైలజ, లక్ష్మి, బులియన్ మర్చంట్స్ సభ్యులు బిజెపి నాయకులు మేడ మురళీధర్, కశెట్టి కృష్ణమూర్తి, కేతపల్లి చంద్రశేఖర్, గిరినాథ్ సెంటర్ వేణు , బద్రిషెట్టి రవికుమార్, నాగరాజు,శంకర్, రవిప్రకాష్, పుల్లయ్య అన్ని అసోసియేషన్ మరియు సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

# మరోమారు మోసం చేసేందుకే జగన్ తిరుపతి పర్యటన.

**-నాస్తికులు, అన్యమతస్థులను టీటీడీ ఛైర్మన్లుగా నియమించి అపవిత్రం చేసిన జగన్.**

**-జగన్ సుంకులమ్మ కొరడా ( సెలకాల) లతో కొట్టుకున్నా చేసిన పాపం పోదు.**

**-కల్లూరు శ్రీవీరభద్రస్వామికి బైరెడ్డి సోదరులు ప్రత్యేక పూజలు.**




ఆంధ్ర ప్రగతి కర్నూలు కల్లూరు సెప్టెంబర్ 27: మరోమారు తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తులను మోసం చేసేందుకే వైసీపీ అధినేత వై ఎస్ జగన్ నేడు, మరునాడు తిరుపతి పర్యటన అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు.
శుక్రవారం నంద్యాల జిల్లా ఓల్డ్ కల్లూరు శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన తిరుమల లడ్డును కల్తీ చేసి, ఆలయ పవిత్రతను దెబ్బతీసి, వెంకన్న భక్తుల ఆగ్రహానికి గురైన జగన్, ఆయన గ్యాంగ్ మళ్ళీ సమస్యను పక్కతోవపట్టించేందుకే రెండు రోజుల తిరుమల పర్యటన జగన్ చేస్తున్నాడని విమర్శించారు. రాయలసీమలోని గ్రామాల్లో ఎవరైనా తప్పుచేస్తే చేసిన తప్పుకు గ్రామ ప్రజల సమక్షంలో సుంకులమ్మ కొరడా ( సెలకాల ) తో గ్రామ రచ్చబండ వద్ద కొట్టుకునే సంప్రదాయం అని, వై ఎస్ జగన్ కూడా సుంకులమ్మ కోరాడతో బట్టలు ఇప్పి కొట్టుకున్నా తిరుమలలో చేసిన పాపం పోదని బైరెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే వై ఎస్ ఆర్ కడప జిల్లా పేరును తొలగించి మొదటి నుంచి ఉన్న కడప జిల్లాగానే కొనసాగించేలా ఆదేశించాలని బైరెడ్డి విజ్ఞప్తి చేశారు.
తిరుమల వెంకన్న లడ్డును కల్తీ చేసి తిరుమల పవిత్రతను దెబ్బతీసి, హిందూ సాంప్రదాయాలను పాడుచేసినందుకు నిరసనగా శ్రీ వీరభద్రస్వామి ఆలయ శుద్ధి, పచ్చతాప దీక్ష పూజలు చేశామని బైరెడ్డి వివరించారు. వై ఎస్ జగన్ తో పాటు ఆయన అన్యమతస్థులు, నాస్తికుల గ్యాంగ్ తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో పవిత్రమైన లడ్డు కల్తీ చేసిన ఘోర తప్పిదాన్ని మళ్ళీ జరుగకుండా ఉండేలా ప్రతి ఆలయంలో పచ్చాతప పూజలు చేయాలని బైరెడ్డి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో కల్లూరు లక్ష్మిరెడ్డి, వేముల శ్రీధర్, బీజేపీ నాయకులు నాగరాజు, తదితరులు పచ్చాతాప పూజల్లో పాల్గొన్నారు.

# బాలికలను చదివించండి కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 27:
నంద్యాల పట్టణ శివారులోని నందమూరి నగర్ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ రైట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (ల్యాంప్) సహకారంతో దళిత సంక్షేమ సంఘం సొసైటీ డైరెక్టర్ ఎస్ శామ్యూల్ ఏర్పాటుచేసిన బాలికలను చదువుకించండి ం ప్రత్యేక ప్రతిభావంతుల హక్కుల గురించి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర యువ నాయకుల ఎన్ఎండి ఫయాజ్ , ఎంఈఓ బ్రహ్మం , దిశా సిఐ సురేష్ బాబు , ఉర్దూ స్కూల్స్ ఇన్స్పెక్టర్ అస్మద్దీన్ , సిడబ్ల్యుసి సభ్యులు వెంకటరమణయ్య , హెచ్ఎం హుస్సేన్ పీరా , ల్యాంప్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సుబ్బాయమ్మ ,దళిత సంక్షేమ సంఘం నంద్యాల అధ్యక్షులు సానుమల సామేలు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ.. మనదేశంలో దివ్యాంగులు ఎక్కువగానే ఉన్నారు వారికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు . ప్రతి ఒక్క దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు . వారికి ప్రత్యేక రక్షణ చట్టాలు ప్రత్యేక పథకాలు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.ఉర్దూ డీఐ ఎస్.అస్మద్దీన్ మాట్లాడుతు ప్రతి పిల్లని బడికి పంపాలని, దివ్యాంగులైనా పిల్లల్ని నిర్లక్ష్యము చేయకూడదు అని సందేశం ఇచ్చారు. లాంప్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సుబ్బాయమ్మ మాట్లాడుతు దివ్యాంగులకు వున్న చట్టాలు హక్కులు 21 రకాల అంగ వైకల్యం మరియు లాంప్ వారు అందిస్తున్న విద్యా ఆరోగ్య ఐజిపి గురించి వివరించారు. ఎంఈఓ బ్రహ్మం మట్లాడుతూ ప్రతి మండలం లో బావిత సెంటర్లు వున్నాయని వాటిని దివ్యాంగులైన పిల్లలు ఉపయోగించి వారి బంగారు భవిష్యత్తుకు బాట వేసే బద్యత తల్లి తండ్రులది అన్నారు. అనంతరం ల్యాంప్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు ముద్రించిన ఆంధ్రప్రదేశ్ బాలల విన్నపములు తో కూడిన విభిన్న ప్రతిభవంతులు హక్కులు , వారి అవసరాలు గురించి నాయకుల చేతుల మీదుగా దివ్యాంగ బాధిత మరియు అవసరాలలో వున్న బాలల సమగ్ర అభివృద్ధి కరదీపిక పుస్తకాన్ని ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో తాటికొండ బుగ్గ రాముడు మరాటి సూరి , ఉమా కాంతయ్య బాలల సంరక్షణ అధికారి సింగారయ్య , స్టార్ సొసైటీ కార్యదర్శి గడ్డం సుబ్బరాయుడు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ సభ్యురాలు వై రాజేశ్వరమ్మ, రాపిడ్ సంస్థ బర్నబాస్ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 27: కొత్తగా నియమించబడిన ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఉమ్మడి కర్నూలు జిల్లా డిప్యూటీ కమిషనర్ శ్రీమతి పి శ్రీదేవి నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి గనియా రాజకుమారి ని మర్యాదపూర్వకంగా కలిశారు త్వరలో అమలు కాబోయే నూతన మద్యం విధానం గురించి కలెక్టర్ కు వివరించారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో ప్రభుత్వం చేపట్టబోయే నవోదయం వంటి కార్యక్రమాలలో నాటుసారా డ్రగ్స్ మరియు అక్రమ మద్యం నిర్మూలన కార్యక్రమాలను గురించి వివరించారు. దానికి కలెక్టర్ స్పందిస్తూ నూతన మధ్య విధానం అమలులో జిల్లా యంత్రాంగం తరపున సంపూర్ణ సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. అదేవిధంగా నవోదయం వంటి కార్యక్రమాల అమల్లోనూ పోలీసు రెవిన్యూ పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో సహకారం అందిస్తాయని డిప్యూటీ కమిషనర్ కు తెలియజేశారు. వంతు సహాయ సహకారాలు సంపూర్ణంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. విషయంలో నంద్యాల జిల్లా కలెక్టర్ సహాయ సహకారాలను వారు కోరారు నంద్యాల జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మా వైపు నుంచి నూతన మద్యం విధానం అమలు విషయంలో ఎక్సైజ్ శాఖకు సంపూర్ణ సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నంద్యాల కలెక్టర్ బనగానపల్లె ప్రాంతంలో నటుసార తయారీ ఎక్కువగా ఉందని దాన్ని అరికట్టమని డిప్యూటీ కమిషనర్ ను కోరారు. డిప్యూటీ కమిషనర్ స్పందిస్తూ ఎన్ఫోర్సెమెంట్ ను బలోపేతం చేసి నంద్యాల జిల్లాలో నాటు సారాయిని అదేవిధంగా అక్రమ మద్యం ను పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగా నియమించబడిన ఉమ్మడి కర్నూలు జిల్లా ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పత్తిపాటి హనుమంతరావు మరియు నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సాదు రవికుమార్ పాల్గొన్నారు

# జిల్లా పోలీసు కార్యాలయంలో మూడవవిడత మొబైల్ రికవరీ మేళా.

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**







నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు 27వ తేదీ శుక్రవారం నాడు 1066 సెల్ ఫోన్ లు రికవరీ చేయడం జరిగినది. వాటి విలువ సుమారు 2,43,10,400/-
జిల్లాలో మొదటిసారి 27-04-2023 తేదిన 847 సెల్ ఫోన్ లు వాటి విలువ 1,52,98,029/- రూపాయలు ,రెండవ సారి 08-10-2023 తేదీన 510 సెల్ ఫోన్ లు వాటి విలువ 86,57,000/- రూపాయలు
నంద్యాల జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 2426 మొబైల్ లను రికవరీ చేయడం జరిగినది మొత్తం వాటి విలువ 4,82,65,429/- రూపాయలు
మొబైల్ ఫోన్ లు పోగొట్టుకున్నవి రికవరీ చేసి ఇవ్వడంతో ఆనందం వ్యక్తం చేసిన బాధితులు.
ఆంద్రప్రదేశ్ గౌరవ డిజిపి ద్వారకా తిరుమల రావు ఆదేశాలమేరకు మరియు కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ పర్యవేక్షణలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆద్వర్యంలో మొబైల్ రికవరీచేయడం జరిగింది. ఈ మొబైల్ లను వివిద రాష్ట్ర లనుండి అనగా మహారాష్ట్ర, తమిళనాడు ,కర్ణాటక, గోవా , తెలంగాణా మొదలగు రాష్ట్రాల నుండి మరియు ఆంద్రప్రదేశ్ లోని విశాఖపట్టణం, తూర్పుగోదావరి, నెల్లూరు, గుంటూరు, కర్నూలు, కడప, అనంతపురం మొదలగు జిల్లాల నుండి మరియు నంద్యాల జిల్లాలో వివిద ప్రాంతాల నుండి 1066 మొబైల్ ఫోన్ లు రికవరీ చేసి బాదితులకు అప్పగించడమైనది.వీటి విలువ సుమారు 2,43,10,400/- రూపాయలు ఉంది.
జిల్లాలోనే అతి తక్కువ సమయంలోనే వివిధ రాష్ట్రాల నుండి రికవరీ చేసిన 1066 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా శుక్రవారం బాధితులకు అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో "మొబైల్ రికవరీ మేళా" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఏర్పాటు చేశారు.
నంద్యాల జిల్లా పోలీసులు ముందు రోజే ఫోన్ల ను అందజేసేందుకు బాధితులకు సమాచారం అందించి నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంకు పిలిపించి బాధితులకు సెల్ ఫోన్లను అందజేశారు.
ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మిడియాతో మాట్లాడారు. ఇటీవల కాలంలో మొబైల్ మన జీవితంలో ఒక భాగమైందన్నారు. మొబైల్ లలో ప్రతి ఒక్కరూ వారి కుటుంబ మరియు వ్యాపార ఉద్యోగ సమాచారాలను ఒకరితో ఒకరు షేర్ చేసుకోవడానికి ప్రస్తుతం బాగా వినియోగిస్తామన్నారు అలాగే వ్యక్తి గత సమాచారం , బ్యాంకింగ్ సమాచారం మొదలగున్నవి ఆ మొబైల్ లలో ఉంటాయి కాబట్టి మొబైల్ ని జాగ్రత్త గా ఉంచుకోవాలి అని సూచించడం జరిగినది. మొబైల్ ఫోన్ లతో పాటు ప్రజల ఆస్తిని కాపాడాల్సిన భాద్యత పోలీసులపై ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు కారణాలతో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న భాదితులు ఇచ్చిన వివరాలను బట్టి 1066 ఫోన్లు రికవరీ చేశామన్నారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న, చోరి అయిన వాటి పరిష్కారం పై నంద్యాల జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.
నంద్యాల జిల్లాలో మొబైల్ పోగొట్టు కున్నా వ్యక్తి ముందుగా 9121101107 అనే నంబర్ వాట్స్ యాప్ కు హాయ్ అని మెసేజ్ చేసినట్లైతే ఒక లింక్ ని మీరు రిసీవ్ చేసుకుంటారు. ఈ లింక్ ను క్లిక్ చేసి ఈ క్రింది వివరాలను మీ పేరు, మీ జిల్లా , మీ పోలీస్ స్టేషన్ పరిధి , మీ మొబైల్ పోగొట్టుకున్న స్థలము , మీ మొబైలు కు సంబంధించిన ఐ ఎం ఈ ఐ -1, ఐ ఎం ఈ ఐ - 2 వివరాలు మీరు ప్రస్తుతం ఉపయోగిస్తున్న మొబైలు నంబర్ / మొబైలు పోయినప్పుడు సదరు మొబైల్ నందు మీరు వాడినా మొబైల్ నెంబర్ కాంటాక్ట్ వివరాలు సబ్మిట్ చేయాలి.
అలాగే ప్రతి ఒక్క మొబైల్ వినియోగదారు సెయిర్ పోర్టల్ గురించి విడిగా తెలుసుకొని దానిలో కూడా ఫిర్యాదు చేసినచో పోలీస్ వారు మీ మొబైలు ను మీకు తిరిగి తెప్పించి ఇవ్వగలరని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల టౌన్ డిఎస్పి యుగంధర్ బాబు ఏఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు , ఇన్స్పెక్టర్లు ప్రీయతం రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఇస్మాయిల్,ఆదినారాయణ, ఆర్ ఐ శ్రీనివాసులు మొదలగువారు పాల్గొన్నారు.

# ఏపీ రాష్ట్ర హెూటల్స్ అసోసియేషన్ మీటింగ్ ను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 27: నంద్యాల పట్టణ శివారులో ఉన్న ఎల్ కె ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూటల్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో హెూటల్స్ వాళ్లు లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు అన్నారు . ఆంధ్రప్రదేశ్ పర్యాటరంగంగా అభివృద్ధి చెందాలంటే హెూటల్స్ అభివృద్ధి చెందాలని హెూటల్స్ లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు అలాగే హెూటల్ అసోసియేషన్ సభ్యులు వారికి సమస్యలు తెలియజేయడంతో వాటిని విని మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగింది. కేటగిరి వైజ్ గా హెూటల్స్ ని ఇండస్ట్రియల్ గా చేస్తే చిన్న చిన్న ఊర్లలో కూడా హెూటల్స్ రిసార్ట్స్ రావడానికి అవకాశం ఉందన్న దానివల్ల టూరిజం అభివృద్ధి చెందుతుందని మంత్రి ఫరూక్ అన్నారు. అనంతరం మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని హెూటల్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూటల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి , గౌరవ కార్యదర్శి మెట్టా నాగరాజు , కార్యనిర్వాహక కార్యదర్శి రఘువీరా గారు , కోశాధికారి పూర్ణ చందు , మాజీ హెూటల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు స్వర్ణ ప్యాలెస్ విజయవాడ శ్రీనివాస్ కల్ కూర రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన హెూటల్స్ అసోసియేషన్ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడుతున్న ప్రైవేట్ విద్యా సంస్థలు

## -సిపిఐ (యం యల్ )లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 27: నంద్యాల జిల్లా అయినప్పుడు నుండి విద్యాశాఖ అధికారులు మొద్దునిద్ర పోతుండడంతో లక్షలకు లక్షలు ఫీజులు దొబ్బుతూ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు కలుసిత ఆహారం పెట్టి వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఘాటుగా విమర్శించారు నంద్యాల పట్టణంలో పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు బాగుండాలని తిని తినక పిల్లల చదువు కోసం లక్షల రూపాయలు చెల్లెస్తున్న పిల్లల తల్లిదండ్రులకు మాత్రం గర్భశోఖం మిగులుస్తున్న ప్రైవేట్ స్కూలపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలమైయ్యారని అధికారులను విమర్శించారు. ఆ మొన్న గుడ్ షేపర్డ్ స్కూల్ నందు నిర్భంద విద్య వలన స్కూల్ భవనం పైనుండి దూకడం మొన్న శాంతినికేతన్ స్కూల్ లో ఫుడ్ ఫాయిజన్ నిన్న ఎస్ డి ఆర్ స్కూల్ నందు ఫుడ్ ఫాయిజన్ మరి రేపు ఎక్కడో అన్నట్లుగా వున్న ఇంత జరుగుతున్న, ఆ విద్యా సంస్థలపై కనిసం అధికారులు వచ్చి ఎంకవైరీ చేసిన పాపన లేదన్నారు. నంద్యాలలో జిల్లా కలెక్టర్ న్యాయశాఖ మంత్రి వున్న ప్రైవేట్ స్కూల్ పై చర్యలు శూన్యమేనని వారు విమర్శించారు. అసలు నంద్యాల జిల్లాలో ఎన్ని విద్యాలయాలకు అనుమతులు వున్నాయో అలాగే ఆట స్థలాలు సరైన సౌకర్యాలు హాస్టల్లో వసతులు సరిగా ఉన్నాయా లెవా అని ఏ రోజయినా ఏ అధికారైన సోదాలు నిర్వహించారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. మొక్కుబడిగా ఒక సంఘటన జరిగితే పూర్తిగా విచారణ చేయాల్సిన అధికారులే ముడుపులు ముడుతే చాలు అన్న చందంగా తూ తూ మంత్రాంగ విచారణ జరిపామని చెబుతున్నారే తప్ప జరిగిన సంఘటనకు బాధ్యులే లేరని చెప్పడం నిసిగ్గుగా ఉందన్నారు ప్రైవేట్ స్కూల్ అని రేకుల షెడ్డులలో బాతురూం కూడా లేని స్కూల్ వున్నాయని అధికారులకు తెలియదా అని వారు ఆరోపించారు. మొక్కుబడిగా విచారణలు కాదు బాద్యులపై చర్యలు లెవా అని వారు సూటిగా ప్రశ్నించారు ఇక కళాశాలలకు వస్తే ల్యాబ్లు కూడా లేకుండానే పాఠాలు బోదిస్తున్నారు ఇకానైనా అధికారులు మొద్దునిద్ర వీడి పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేని పక్ష%శీ% లో సిపిఐ (యం యల్ )లిబరేషన్ పార్టీ ప్రజా సంఘాలు విద్యార్థి యువజన సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చెప్పడతామని వారు హితువు పలికారు.

# ఆత్మకూరు సబ్ డివిజన్ కు సంబందించి నేర సమీక్షా సమావేశం.

## -జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా.



ఆంధ్రప్రదేశ్ నంద్యాల సెప్టెంబర్ 27:

నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల జిల్లాలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మకూరు సబ్ డివిజన్ కు సంబందించి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించార పోలీస్ స్టేషన్ల వారీగా యూ.ఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు. హత్యలు, హత్యాయత్నాలు,క్రైమ్ అగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సిఆర్ .పి .సి , తదితర కేసులను సమీక్ష చేశారు. ఈ మిసింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని త్వరితగతిన కనుగొనేలా చేయాలని ఆదేశించారు. నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్నీ ఆదారాలు సేకరించి చార్జిషీట్ ధాకాలు చేయాలన్నారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను సీసీటీన్స్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు.

ఆయా కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు సూచించారు.

హత్య కేసుల, పోక్సో కేసులు మరియు కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలని, హత్య మరియు ఇతర కీలకమైన కేసుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని, మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన వారిని పట్టుకొనుటలో నిబద్ధత చూపించాలని సూచించారు.

ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు. బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలకు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు హైవే రహదారులపై వాహనాల తనిఖీలు చేస్తూ ప్రత్యేక చొరవ చూపాలని ,అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వేలి ముద్రలను తనిఖీ చేయాలి.

రానున్న పండుగలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పగడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేసుకోవాలని మరియు సబ్ డివిజన్ పరిధిలో జరిగే నేరాలు రోడ్డు ప్రమాదాలు నేరాలు వాటిపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

లోన్ యాప్ ల మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యం చేయాలన్నారు. ప్రతిరోజు విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి ఉంచాలని తద్వారా నేర నియంత్రణ జరుగుతుందని పలు సూచనలు జారీ చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణాపై ముందస్తు సమాచారం సేకరించి వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా మరియు విక్రయించే వారిపై ఎన్ డి పి ఎస్ కేసులు నమోదు చేయాలన్నారు.గంజాయి రవాణా పై ప్రత్యేక దృష్టి సారించి ఎన్ డి పి ఎస్ కేసులను డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షించాలి. వీటిని అరికట్టడం వల్ల చిన్న పిల్లలను మరియు యువతను కాపాడుకోగలుగుతాము. అధికారులు ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుని ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలి పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు.

ఈ కార్యాక్రమం నందు జిల్లా ఎస్పీ తో పాటు ఆత్మకూరు డీఎస్పీ రామంజి నాయక్ మోహన్ రెడ్డి, విజయంభాన్కర్, ఆదినారాయంణ, ప్రియతమ్ రెడ్డి, మరియు ఆత్మకూరు సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్.

# మహిళలపై జరిగే నేరాలు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 27:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల రెండవ పట్టణ పోలీసులు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వారి సిబ్బంది సహాయంతో నంద్యాల పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో గల బ్యాంకు కోచింగ్ సెంటర్ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు మహిళలపై మరియు చిన్న పిల్లలపై నేరాలు జరుగుచున్న క్రమంలో వాటి భారిన పడకుండా ఉండేందుకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ళ వలలో చిక్కుకుంటే వెను వెంటనే 1930కి సమాచారం అందించిన యెడల బాధితులకు సహాయం అందించబడుతుందని తెలియజేశారు. అత్యాశకు వెళ్లి సైబర్ నేరగాళ్ల చేతిలో పడవద్దని , లోన్ యాప్, బిట్ కాయిన్స్, గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింక్స్ మొదలగు వాటిపై అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. మీరు ఏదైనా ప్రమాదంలో ఉన్నప్పుడు వెంటనే 112 నంబర్ కు కాల్ చేసి మీ వివరాలు తెలియజేసిన యెడల వెంటనే పోలీసులు మీకు రక్షణగా ఉంటారని తెలియజేశారు. నేర నియంత్రణ కొరకు పోలీసు వారు తీసుకున్నటు వంటి చర్యలకు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కొరకు ప్రజల యొక్క సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే వ్యాగన్లను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 27: జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ నంద్యాలలోని ఎరువుల తనిఖీని రైల్వే స్టేషన్లో వచ్చినటువంటి ఎరువులను పరిశీలించారు గ్రీన్ స్టార్ కు సంబంధించి పిక్ కంపెనీకి సంబంధించి యూరియా డిఏపి మరియు 20 20 13 ఎరువులు మరియు కోరమండల్ కు సంబంధించినటువంటి 13 ఎరువులు 20 20 13 ఎరువులు మరియు 28 28 ఎరువుల యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా ఈ యొక్క ఎరువుల సరఫరా ఏపీ మార్ఫెడుకు 50 శాతం కేటాయించాలని మరియు ప్రైవేట్ డీలర్లకు కేటాయించిన ఎరువుల సరఫరాను కంపెనీలు మరియు వ్యవసాయ అధికారులు సరిగా సరఫరా అవుతున్నాయా లేదా మరియు అధిక ధరలకు అమ్మకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. డిబిటిలో ఎరువుల యొక్క అమ్మకాలను తప్పనిసరిగా రైతులకే అమ్మ వలసిందిగా తెలియజేశారు కంపెనీ యొక్క అధికారులు ఎరువులను మండలాల్లో ఉన్నటువంటి అవసరమ దృష్టిలో పెట్టుకొని ఈ యొక్క ఎరువుల సరఫరాను సరైన పద్ధతిలో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు ఇందులో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ మరియు నంద్యాల వ్యవసాయ అధికారి సాంకేతిక అధికారి కళ్యాణ్ కుమార్ స్పిక్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ శివ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్ల నిర్మాణాన్ని పూర్తిచేయండి.

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణయా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 27: జిల్లాలో 439 అంగన్వాడీ కేంద్రాల్లో 231 టాయిలెట్లు, 425 త్రాగునీటి పైపులైన్ల ఏర్పాటుకు ప్రభుత్వం 1.55 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని... నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్లు, మంచినీటి సౌకర్యంపై ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, సిడిపిఓ లతో సమావేశం నిర్వహించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఒక్కో అంగన్వాడీ కేంద్రంలో టాయిలెట్ నిర్మాణానికి 36 వేల రూపాయల చొప్పున 231 టాయిలెట్లకు 83.16 లక్షలు, మంచినీటి సదుపాయం కోసం 17 వేల రూపాయల చొప్పున 425 అంగన్వాడి కేంద్రాలలో 72.25 లక్షలు... మొత్తం 656 పనులకు గాను కేంద్ర ప్రభుత్వం1.55 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందన్నారు. ఒక్కో టాయిలెట్ నిర్మాణాన్ని మనసుపెట్టి చేస్తే మూడు రోజులలో చేయవచ్చుని... ప్రయత్నిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. మంచినీటి సదుపాయం, టాయిలెట్ల నిర్మాణాలకు సంబంధించిన పనులను వెంటనే ప్రారంభించి అక్టోబర్ 15 తేదే లోగా నాణ్యతతో పూర్తి పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆలస్యం చేసే కొద్ది మెటీరియల్ కాస్ట్ పెరగడంతో పాటు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేమన్నారు. సంబంధిత అంగన్వాడీ కేంద్రాల సిడిపిఓలు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లతో సంప్రదించి పనుల పురోగతిపై ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన వెంటనే నిధులు మంజూరు చేస్తామన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలకు త్రాగునీటిలో కెమికల్, బ్యాక్టీరియల్ కంటామినేషన్ లేకుండా శుద్ధమైన నీటిని సరఫరా చేయాలన్నారు. టాయిలెట్ల నిర్మాణాల పనులకు సంబంధించి సంబంధిత ఎమ్మెల్యేల నోటీసులలో ఉంచి అప్పగించిన పనులను వెంటనే పూర్తి చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు.

ఉపాధి హామీ కింద 100 రోజుల ప్రణాళికలో భాగంగా నాలుగు కిలోమీటర్ల సిసి డ్రైన్ల లక్ష్యానికి గాను 2.8 కిలోమీటర్ల డ్రైన్లు పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న 1.2 కిలోమీటర్ల సిసి డ్రైన్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలన్నారు. 200 రోజుల ప్రణాళికలో భాగంగా 9 కిలోమీటర్ల మేర సిసి డ్రైన్ల నిర్మాణాలను డిసెంబర్ రెండవ వారం నాటికి పూర్తి చేయాల్సి ఉంటుందని ఈ మేరకు లక్ష్యాలను నిర్దేశించుకుని పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జలజీవన్ మిషన్ లో ఇంటింటి కొళాయి కనెక్షన్లలో వున్న సమస్యలను అధిగమించి పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈలు, ఏఈ లు అన్ని ప్రాజెక్టుల సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.